# ఓ నా మనసా వినవే....

## (ఆధ్యాత్మిక తత్వాలు)

ఆర్కుట్. మురళి.
జనకోట.రవి.

# ఓ నా మనసా వినవే...

(జ్ఞాన తత్వాలు)


<u>రచయిత</u>



ఆర్కాట్. మురళీ కృష్ణ

S/O వెంకటరత్నం.

6-9-121-8,

గరిడివీధి, నాయుడుపేట

524126 నెల్లూరు జిల్లా.

8019888418.

<u>వ్యాఖ్యాత</u>



ఇనకోట.రవి.

6-12-665-21

పిచ్చిరెడ్డితోపు, నాయుడుపేట

9704800096.



<u>ప్రచురణ</u>

కార్తీక పౌర్ణమి ప్రచురణలు

<u>వెల:</u> 50.

ప్రథమ ప్రచురణ: మే 2014.

క్రియేటివ్ వర్క్ : శోభన్.

# <u>అంకితం</u>




గురుర్ బ్రహ్మా, గురుర్ విష్ణు:
గురుర్ దేవో మహేశ్వర:
గురుర్ సాక్షాత్ పరబ్రహ్మా
తస్మై శ్రీ గురువే న్నమ:

మనలోని అజ్ఞానమనే చీకటిని తొలగించి
జ్ఞానమనే చిరుదీపాన్ని వెలిగించే వారే గురువు.

తపస్సులో మునిగితేలుతున్న నన్ను చిటికినవేలు పట్టుకొని ఆధ్యాత్మిక దారులవైపు నడిపించిన నా గురువు శ్రీ.శ్రీ.శ్రీ. విజయానంద స్వామి.

10-10-1961 విజయ దశమినాడు, దుర్గయొక్క అనుగ్రహా కటాక్ష వీక్షణలతో శ్రీ.శ్రీ.శ్రీ. విజయానంద స్వామి జన్మించారు. ఆయన కారణజన్ములు. తమ శ్రీశైలంలో జడల స్వామి, కనిగిరి యోగిని మాత శకుంతల దేవిల యొక్క శిష్యరికం చేశారు

మోహనరావు గురువు దగ్గర ఉపదేశాన్ని పొందిరు. సాధన ఎంతో నిష్ఠగా చేశారు. ఎంతో మంది శిష్యులను, భక్తులను విశేషంగా ఆకట్టుకున్నారు. శ్రీ.శ్రీ.శ్రీ. విజయానంద స్వామి వారు సర్వమతబ్రహ్మా ఆశ్రమ జ్ఞాన పీఠాధిపతులు.

నేడు ఏకసిరి తిప్పలోని భూపతేశ్వర స్వామి వారి సేవలో తరిస్తూ.... భక్తుల కోరికలను సాకారం చేయడంలో ..... తను దైవాంకితుడై పరిచర్యలు చేస్తూ భక్తులకు అండగా ఉంటూ, ఆధ్యాత్మిక త్రోవలో మమ్ములందరిని ఏకతాటిపై నడిపిస్తున్నారు.

చంద్రునికో నూలు పోగులా, ఎవరెస్టు లాంటి నా శ్రీ.శ్రీ.శ్రీ. విజయానంద స్వామి గురువు గారికి, ఈ నా 'ఓ మనసా వినవే ' అనే గ్రంధాన్ని మనస్ఫూర్తిగా అంకితము చేయుచున్నాను.
శ్రీ.శ్రీ.శ్రీ. విజయానంద స్వామి గురువుగారి ఆశీస్సులతో మరిన్ని రచనలను చేయాలని కోరుకుంటున్నాము.

- ఆర్కాటు. మురళీకృష్ణ.
- ఐనకోట. రవి.



## ముందుమాట



ఈ సృష్టి ఎంతో అందమైంది. దేవుడు చిత్రకారునిగా మారి వర్ణమయ, వైవిధ్యమైన సప్త వర్ణశోభిత తేజోమయమైనది ఈ సృష్టి.

ఇక్కడ మైదానాలు, కొండలు ,లేళ్ళు, సెలయేళ్ళతో కళకళలాడే పచ్చికమైదానాలతో లతలతో ఆకాశాన్నంటే దేవదారులతో సువాసనలు వెదజల్లే పుష్పాలతో, మిలమిల మెరిసే ఎడారులతో, మనసుండి చూడాలేకాని ప్రకృతి గురువుగా మారి ప్రతి వస్తువు మనకు ఏదో బోధిస్తున్నట్లుగా వుంటుంది.

అలాంటి ఈ విశ్వాంతరాళ్లోనే సకల చరాచర ప్రాణికోటిలో, మానవ జన్మ ఎంతో ఉత్కృష్టమైంది, శ్రేష్టమైంది. మనిషిలో ఎన్నో విలువైన అవయవాలున్నాయి. కనిపించే కళ్ళు, చెవులు, నోరు, ముక్కు, చేతులు, కాళ్ళు, చర్మం, అలాగే అంతర్లీనంగా వున్న గుండె, మెదడు,మూత్రపిండాలు,కాలేయం ఇలా ఎన్నో కీలకమైనవి వున్నాయి.

ఇలాంటి ముఖ్యమైన అయవాలని ఏది గొప్ప అని ఎలా చెప్పలేమో ఎంతో గొప్పదైన అమూర్తమైన మనసు గురించి మాత్రం ఎంత చెప్పినా ఇంకా ఎంతో మిగిలే వుంటుంది.

మనసు నిత్యజీవితంలో ఎన్నో సమస్యలకు ఎలా స్పందిస్తుందో నిర్దుష్టంగా చెప్పలేం. సున్నితమైన మనసు చేసే 'మాయాజాలం' మనల్ని తోలుబొమ్మలాటలో పాత్రులుగా చేసి ఆడిస్తాడా అన్నట్లుగా వుంటుంది.

మనసు మాయ అనే పంజరంలో చిక్కి అదే స్వర్గమని భ్రాంతి చెందుతుంటుంది. ఊబిలో కూరుకొని ఇదే సంసార స్వర్గమని ఓలలాడుతుంటుంది. ఈ మనస్సే ... వ్యవహారాలకి మూలం. స్నేహానికి, శత్రుత్వానికి, బంధానికి, శాంతికి, క్రోధానికి, మోక్షానికి,ముక్తికి వీటన్నిటికి కారణమవుతుంది. మనసే వివిధ మనోవికారాలకి, వివిధ రకాల దుర్వ్యసనాలకి, దుర్వాసనలకి కారణభూతమవుతుంది. మన రాగద్వేషాలకి విడుదలయ్యే విషవ్యర్థాలకి కూడా మనసే మూలం.

మనస్సనేది సముద్రంలోని కెరటాలలా భవబంధాలలో చిక్కుకుని అల్లాడుతుంటుంది. మంచి చెడుల ఉయ్యాలలూగుతుంటుంది.మనసుని మంచివైపు అమ్మలా లాలించి ఆధ్యాత్మిక వైరాగ్యపు గోరుముద్దలని ఓ మనసా వినవే ద్వారా మీ మదిలో నిక్షిప్తం చేయాలనే సదుద్దేశ్యంతో విరచితమైనది.

మనసుని ఆధ్యాత్మిక జ్ఞానముతో ఉత్తేజపరచి, తట్టి లేపి,ఏది సత్యమో? ఏది నిత్యమో? ఏది ఆత్మజ్ఞానమో? ఏది ఆత్మపరిశీలనమో? ఏది చేయాలో ఏది విసర్జించాలో? 108 మార్మిక తత్వాల ద్వారా మీ ముందుకు వ్యాఖ్యానంతో కూడిన ఓ మనసా వినవే! అనే జ్ఞన తత్వాలని రచించడం జరిగింది.

ఇందులోని తప్పు ఒప్పులుని మన్నించి, మమ్మల్ని, మీ బిడ్డల్లా ఆదరించి మరిన్ని రచనలను మీ ముందుకు తెచ్చేలా ఆశీర్వదించాలని కోరుకుంటూ.....

– ఆర్కాటు. మురళీకృష్ణ.

– ఐనకోట. రవి.

1

నాది నాది అని నీది నీది అని

విలపించుటేల మనసా!

వ్యాఖ్యానం 1:- ఈ సృష్టిలో అపార జ్ఞాన సంపద వుంది. దీనిని వదిలివేసి, నశ్వరమైన ఇహాసంపద కొరకు పాకులాడుట ఎందుకు? ఇందతా నాదే నాదే అని దేబిరించడం ఎందుకు? ఆ సొత్తంతా నీదే నీదే అని ఈర్ష్య పడటం ఎందుకు? తెలుసుకో మనసా!

2

నిజమైన తత్వమును

తెలుసుకోయి మనసా!

వ్యాఖ్యానం 2:- కొబ్బరిలో దాగున్న తీయని నీళ్ళు జ్ఞానమని తెలుసుకోలేవా? నిజమైన జ్ఞాన జాలాన్ని త్రాగలేవా?

3

సృష్టికే సృష్టి నీవు అని

ఇది మాయని తెలెసుకోయి మనసా!

వ్యాఖ్యానం 3:- సృష్టికే నీవు నకలని అర్థంచేసుకో కంటికి కనిపించేదంతా మాయని తెలుసుకో.

4

నాలోన నీవేనని నీలోన నేనేనని

తెలుసుకోయి  మనసా!

వ్యాఖ్యానం 4:- సకల చరాచర జీవజాలం అంతా నీవె అయివున్నావు. నీలోనే సకలాండకోటి అంతా కొలువైవుంది. సూక్ష్మంలోనే మోక్షం వుంది.

5

మాయలో నీవు

ఉన్నావు  మనసా!

వ్యాఖ్యానం 5:- ఈ జగత్ అంతా మిథ్య అందులో నీవును పాత్రను ధరించివున్నావు.

6

మాయలో ఉండి సంసార బంధములు

శాశ్వతము అనుకొంటివి  మనసా!

వ్యాఖ్యానం 6:- ఈ సంసారమంతా శాశ్వతం నేను శాశ్వతం అని భ్రమపడుచున్నావు. ఇది కేవలం గాలిబుడగలాంటిదని తెలుసుకో.

7

మాయలో శాశ్వతములో ఉండి
సంతోషము శాశ్వతము అనుకొంటివి మనసా!

వ్యాఖ్యానం 7:- మాయ అనేది కర్పూరం లాంటిది.
అది ఎలాగ కరిగిపోతుందో....
సంతోషం కూడా కరిగిపోతుంది!

8

మాయలో పుట్టి మాయలో పెరిగి అంతా
మాయని తెలుసుకో మనసా!

వ్యాఖ్యానం 8:- పుట్టేటప్పుడు తలక్రిందులుగా పుట్టావు.
మాయకి లోనై నీ జీవితం తలక్రిందులు కాకుండా తెలుసుకో.
మాయ అనే గుడ్డును పగలకొట్టుకురా!

౯

పూర్వజన్మ కర్మలు చేసితినని
ధుఖించుచున్నావు మనసా!

వ్యాఖ్యానం ౯:- గతంలో అనేక రకాల కర్మలు చేసితివి.
దాని తాలూకు బాధలని నేడు అనుభవిస్తున్నావని తెలుసుకో మనసా!

10

దైవనామ స్మరణచే
కర్మలు తొలిగిపోవును మనసా!

వ్యాఖ్యానం 10:- దేవుడిని తలచుకో
కర్మలని పాము కుబుసంలా వదిలేయి మనసా!

11

మూఢ జనులు సత్యమును
గ్రహించలేక మాయలో ఉన్నారు మనసా!

వ్యాఖ్యానం 11:- మూఢ జనులు అబద్ధాన్ని ప్రేమిస్తున్నారు.
నిజాన్ని ద్వేషిస్తున్నారు.
ఇదంతా కలి మహిమ కాదా మనసా!

12

జ్ఞానము చేత సత్యమును
గ్రహించి దైవత్వమును పొందుము మనసా!

వ్యాఖ్యానం 12:- ఎఱుకని కలిగివుండి, సత్యముని వెలిగించి
అజ్ఞానాన్ని పారదోలి, దైవత్వాన్ని పొందు మనసా!

13

అంద చందములను చూసి
మురిసిపోవనేల మనసా!

వ్యాఖ్యానం 13:- కాలంతో కరిగిపోయే అందచందాలను చూసుకొని గర్వించకు
అది సాయంత్రం ఎండలా కృంగిపోతుంది.

14

ఈ మాయ దేహం మూడునాళ్ల
ముచ్చటోయి మనసా!

వ్యాఖ్యానం 14:- ఈ దేహం ఆకాశమంత శాశ్వతం అనుకుంటున్నావా?
ఇది మూడునాళ్ల ముచ్చటే నని తెలుసుకో.

15

బలహీనుడు నేను అని
విలపించుటేల మనసా!

వ్యాఖ్యానం 15:- పరిస్థితుల ప్రాబల్యంకు లోనై నేను బలహీనుడని ఏడుస్తూకూర్చోకు.
ఆవగింజంత విత్తనంలో కదా మర్రి చెట్టు దాగుంది.

16

శక్తులన్నియు
నేలోనే ఉన్నాయి మనసా!

వ్యాఖ్యానం 16:- నీలోని చెడుని సంహరించడానికి, అష్టశక్తులు
నీలోనే ఉన్నాయని తెలుసుకో మనసా!

17

ధైర్యమును
చేపట్టవోయి మనసా!

వ్యాఖ్యానం 17:- తండ్రి బిడ్డను చిటికిన వేలు పట్టుకొని నడిపించినటుల
నీవు దేవుని యొక్క చేయిపట్టుకొని విడవకు.

18

సృష్టి యందు ఆత్మ ఒక్కడే కాని
రెండవది లేదోయి మనసా!

వ్యాఖ్యానం 18:- ఈ సృష్టిలో ఆత్మ సూర్యుని లాంటిది. రెండు సూర్యుళ్ళు ఎలా వుండరో,
ఆత్మ కూడా ఒక్కటని తెలుసుకో మనసా!

19

గురు పాదముల బట్టి తత్వమును
తెలుసుకోయి మనసా!

వ్యాఖ్యానం 19:- గురువుల యొక్క ప్రీతిని పొంది వారిచే సత్యాన్వేషణ చేసి,
తత్వమును తెలుసుకొని సత్యమార్గాన నడువు మనసా!

20

అజ్ఞానము వదిలి
జ్ఞానము పొందు మనసా!

వ్యాఖ్యానం 20:- అజ్ఞానమనే మురికి బట్టలని విసర్జించి
జ్ఞానమనే కొత్త బట్టలు ధరించు.

21

అజ్ఞానము అను విషయభోగములు
మూఢ్జాల ముచ్చటోయి మనసా!

వ్యాఖ్యానం 21:- అజ్ఞానము చేత భోగలాలసత్వమే జీవిత పరాకాష్ట అని
గుడ్డిగా వెళ్ళక ఇది మూడునాళ్ళ ముచ్చటని తెలుసుకో మనసా!

22

జ్ఞానమే గురువని
తెలుసుకోయి మనసా!

వ్యాఖ్యానం 22:- గురువంటే ఎవరోకాదు నీ అజ్ఞానాన్ని
పొరలు పొరలుగా తొలగించే జ్ఞానమే..

23

ఆరు గుర్రాల బండి

ఎక్కివున్నావు మనసా!

వ్యాఖ్యానం 23:- అరిషడ్వర్గాలకి బానిసై, ఆరు గుర్రాల బండి
ఎక్కి గమ్యం లేని బాటసారివైనావు.

24

గురు సాధనలో ఆ ఆరు

గుర్రాలను కూల్చివేయి మనసా!

వ్యాఖ్యానం 24:- నిత్యం గురువు సమీపంలో ఈ ఆరు గుర్రాలకు
కళ్లెం వేసి రారాజువై వెలుగు.

25

జగతిలో భక్తి సాధనం

ఒక్కటే ముక్తికి త్రోవ మనసా!

వ్యాఖ్యానం 25:- ఈ ప్రపంచంలో భక్తి అనే ఊత కర్రతో
యుక్తిగా బాటసారివై వెళ్ళు .

26

సృష్టిలో అన్ని జీవరాశులు

నీ యొక్క రూపాలే మనసా!

వ్యాఖ్యానం 26:- ఈ అండ పిండ బ్రహ్మాండకోటి అంతా
నీ యొక్క ప్రతిబింబాలే.

27

శివ శివ అంటూ నిత్యము

స్మరణ చేయి మనసా!

వ్యాఖ్యానం 27:- నిత్యము శివా! శివా! అంటూ జపించు

28

ఈ ధరణిలో గొప్ప గొప్ప అని

నేను అనుకుంటిని మనసా!

వ్యాఖ్యానం 28:- శివ మంత్ర జపం చేత ఎంత పరవశించెదవో
గ్రహించు మనసా!

**End of Preview.**

**Rest of the book can be read @**

http://kinige.com/book/O+Na+Manasa+Vinave

* * *